విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 07 అక్టోబరు 2025 | 8 పేజీలు

నేడు నారావారిపల్లికి ముఖ్యమంత్రి రాక

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా నారావారిపల్లి పర్య టన నిమిత్తం రానున్న నేప థ్యంలో, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటే శ్వర్లు, ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, నారా వారిపల్లి



2 లో

తిరుమల ఘాట్‌రోడ్డులో.. భద్రత కవచం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి భక్తుల సేవ కోసం టీటీడీ సాంకేతికత వినియోగంపై ఫోకస్ చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలోను ఇస్రో సేవలను వినియోగించింది. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటి లిజేన్స్ ద్వారా భక్తుల దర్శనం వేగంగా

2 లో

పింఛన్ కష్టాలు

▶ పింఛన్ కోసం స్ట్రెక్చర్ పై కలెక్టరేట్‌కు

▶ జీవనాధారం కోల్పోయామని వికలాంగుడు జెసికి వినతి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: నారాయణవనం మండలం, సుబ్బనాయుడు కండ్రిగకు చెందిన లక్ష్మయ్య (తండ్రి లేట్ నాగయ్య) వయస్సు 25 సం" గత 2023 జనవరిలో కూలీ పనిలో ప్రమాదానికి గురై వెన్నెముక విరగడంతో మంచానికే పరిమితమయ్యాడు. జీవనాధారం లేక ఇబ్బందులు పడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని స్ట్రెక్చర్ పై వచ్చి సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌కు వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరిగినా పెన్షన్ మంజూరు కాలేదని బాధితుడు తల్లి రేణుక వేదన వ్యక్తం చేశారు. కూలి పని తప్ప కుటుంబానికి వేరే ఆదాయం లేదని, కొడుకును చూసుకోవడానికే ఇంటికే పరిమితమ య్యానని, జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. కూలి పనికి పోయి భవనం నుంచి పడి తమ బిడ్డ ఈ దుస్థితిలో ఉన్నాడని, ఆ భవన యజమాని సహాయం చేస్తామని చెప్పి తమ కుటుంబంతో సంతకాలు తీసుకొని తర్వాత చేతులెత్తేసారని, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తమ బిడ్డ సహచరుల సలహా మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. బాధితుడి సహచరులు మునివేలు, రాము, వర్మ తదిత రులు కలెక్టరేట్ వద్ద హాజరై, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

24న ఎల్వీఎం 3-ఎ5
రాకెట్ ప్రయోగం

- షార్‌కు చేరుకున్న ఉపగ్రహం
- టవర్ లేకుండానే ఇకపై ఇంటర్నెట్..
- ఇస్రో నెక్స్ట్ లాంచ్ టార్గెట్ అదే..!

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : మీరు కొండల్లో ఉన్న లోయల్లో ఉన్న మీ మొబైల్ ఫోన్ ఇక పని చేస్తుంది. సిగ్నల్స్ లేవు అనే బెడద అసలే ఉండదు. మీ ఇంటర్నెట్ హై స్పీడ్‌తో పరుగెడుతుంది. ఏదో ఓ నెట్‌వర్క్ కంపెనీకి యాడ్ కాదు, ఈ నెల 24 వ తేదీ లో శ్రీహరికోట నుంచి ఓ రాకెట్ ప్రయోగం ద్వారా ఇదంతా జరగనుంది. బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్‌వి ఎం-4 రాకెట్ ద్వారా అమెరికాలో తయారైన ఉపగ్రహాన్ని ప్రయోగిం చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమవు తోంది.శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ

2లో

నకిలీ మద్యం తయారీ సూత్రధారికి
చంద్రబాబు ఆశీస్సులు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

నకిలీ మద్యం తయారీలో ప్రధాన సూత్రధారి అయిన జయచంద్రా రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులు ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి ఎద్దేవా చేశారు.

వార్త మెయిన్ పేజీలో

మార్క్సిజం అజరామరం

సైద్ధాంతిక చైతన్యంతో ప్రజా ఉద్యమాలు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి

వార్త మెయిన్‌లో

దేవళంపేట ఘటనలో సర్పంచ్ గోవిందయ్య అరెస్ట్

➔ స్వార్థ రాజకీయం కోసం నిందితుడు ఎత్తుగడ

➔ విచారణ కొనసాగుతుంది : చిత్తూరు ఎస్పీ తుషార్ డూడీ

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన కేసులో సర్పంచ్ గోవిందయను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. ఈనెల మూడో తేదీన దేవళంపేట లోని అంబేద్కర్ విగ్రహాన్ని కొందరు గుర్తుల వ్యక్తులు దహనం చేశారన్న సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించింది. దీనిపై పలువురు ప్రజాప్రతినిధులు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసైతం దీన్ని సీరియస్‌గా తీసుకొని సమగ్రంగా దర్యాప్తు కొనసాగించి నిందితులను

2 లో

ముఖ్యమంత్రి రాక

(మొదటి పేజీ తరువాయి) హెలిపాడ్ నుండి ప్రోగ్రాం ప్రాంగణం వరకు కన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ , ఎస్పీ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, భద్రతా పరంగా ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటన ఏర్పాట్లలో పోలీస్, ఫైర్, హెల్త్, విద్యుత్, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

భద్రత కవచం

(మొదటి పేజీ తరువాయి) జరిగేలా కసరత్తు జరుగుతుంది. ఈ సమయంలోనే టిటిడి శ్రీవారి భక్తులకు ఘాట్ రోడ్డు లోఎలాంటి భయం లేకుండా భద్రత కవచం ఏర్పాటుకు నిర్ణయించింది. టీటీడీ భక్తులకు భద్రత కల్పించేలా కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల పర్వత మార్గాల్లో కొన్ని సందర్భాల్లో సమస్య ఏర్పడుతున్నాయి. కొండ చ రియలుజారీ పడడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు పెద్దపెద్ద రాళ్లు రహదారిపై పడడంతో వాహన రాకపోకలు అంతరాయం కలిగాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు టీటీడీ నూతన సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగించనుంది. అందులో భాగంగా ఘాట్ రోడ్డు లో రాక్ బోల్టింగ్, రాక్ ఫినిషింగ్, విధానం తీసుకొచ్చింది. దీని ద్వారా పర్వతప్రాంతాల్లో కొండచరి యలువిరిగి పడకుండా నిరోధించవచ్చు. ఈ తరహా ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతి అమలకు నిర్ణయం తీసుకుంది. ఈ విధానంలో పెద్ద కొండ గోడలలో ఉక్కు బోల్ట్ లు బిగించి వాటిని కాంక్రీట్ తో బలపరుస్తారు. ఆపై వాటి చుట్టూ ఇనుప వలలు వేస్తారు. ఈ విధానం వలన కొండలోని రాళ్లు కదలకుండా పటిష్టంగా ఉంటాయి. తిరుమల ఘాట్ రోడ్డుల్లో ఈ పద్ధతిని ఉపయోగించడం ద్వారా వర్షాల సమయంలో రాళ్లు జారిపడే ప్రమాదాలు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ ప్రాజెక్టుపై టీటీడీ ఐఐటి మద్రాస్ సహా ఇతర సంస్థల నిపుణులను సంప్రదించారు. వీరు ఘాట్ రోడ్డులోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి. అక్కడ తగిన రాక్ బోల్టింగ్ విధానాన్ని సూచించారు. అక్కడ రాళ్ల స్థితి, మట్టి రకం, వర్షపాతం, రహదారి ఎత్తు వంటి అంశాలను పరిశీలించి తగిన బోల్టింగ్ డిజైన్ అమలు చేస్తున్నారు. అదే సమయంలో ఒక చెట్టు కూడా తొలగించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుమల అడవుల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా ఉండేలా రాళ్ల చుట్టూ మాత్రమే నిర్మాణం జరుగుతుంది. కొండ బోల్టింగు తో పాటు రాక్ ఫెన్సింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇది పర్వతాల పైన ఉన్న చిన్న రాళ్ల కిందకు జారిపోకుండా అడ్డుకుంటుంది. ఫెన్సింగ్ కోసం అధిక బలమున్న మెష్ నెటులు ఉపయోగిస్తున్నారు. వర్షాకాలంలో ఈ రాక్ బోల్టింగ్ వ్యవస్థ ప్రాణ రక్షక కవచంలా ఉంటుంది. ప్రస్తుతం మొదటి దశగా పలు ప్రాంతాల్లో పనులు పూర్తి చేశారు. రెండో దశలో మిగిలిన ప్రాంతాల్లో కూడా అమలు చేస్తున్నారు.

సర్పంచ్ గోవిందయ్య అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) అరెస్ట్ చేయాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. దీంతో జిల్లా పోలీసు యంత్రాంగం సమగ్ర దర్యాప్తును చేపట్టింది. ఈ కేసు సంబంధించి సోమవారం చిత్తూరు ఎస్పీ తుషార్ డూ డీ విలేకరులతో మాట్లాడుతూ. దేవలంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టకపోయినా, పెట్టినట్లు వదంతులు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన సర్పంచ్ గోవిందయ్యను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈనెల మూడో తేదీ ఉదయం సుమారు 2 గంటల ప్రాంతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దేవలంపేట గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అనుకొని ఉన్న టెంకాయ మట్టలతో నిర్మించిన ఒక షాపును పెట్రోల్ పోసి నిప్పు అంటించారని సమాచారం మేరకు వెదురుకుప్పం ఎస్.ఐ. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో అంబేద్కర్ విగ్రహం స్వల్పంగా కాలిందన్నారు. ఈ ఘటనపై బొమ్మనపల్లి పంచాయతీ సెక్రటరీ రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై నగరి డి.ఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలాన్ని సందర్శించిన క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఇతర టెక్నికల్ టీమ్స్ సంఘటనా స్థలంలో కొన్ని నమూనాలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా సాంకేతికతను ఉపయోగించి ఈ ఘటనకు మూల కారణం సర్పంచ్ గోవిందయ్య అని నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. తదుపరి విచారణలో భాగంగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మిన్నెల అనే ఆమె చిల్లర అంగడికి నిప్పుపెట్టారని మిన్నెల గోవిందయ్యకు ఫోన్ చేసి తెలుపగా గోవిందయ్య సంఘటనా స్థలానికి వచ్చి మిన్నెలకు లబ్ధి చేకూర్చేలా చేసి, తనకు ప్రతి విషయంలో సతీష్ నాయుడు అడ్డ వస్తున్నాడన్న అక్కసు తో ఈ నేరాన్ని అతని పైకి నెట్టి స్వలాభం పొందాలని భావించిన గోవిందయ్య, అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి స్వలాభం పొందాలని చూశాడని విచారణలో నిర్ధారణ అయినట్లు ఎస్పి తెలిపారు. దీనిపై ఐదో తేదీ సాయంత్రం గోవిందయ్య ను కార్వేటినగరం బస్ స్టాప్ వద్ద అరెస్ట్ చేసి, సోమవారం జుడీషియల్ కస్టడీకి పంపడం జరుగుతుంది , దీనిపై తదుపరి విచారణ కూడా దర్యాప్తులో ఉన్నదని ఎస్పీ తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు.

రాకెట్ ప్రయోగం

(మొదటి పేజీ తరువాయి) ఇస్రో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండవ లాంచ్ ప్యాడ్ నుండి అక్టోబర్24 తేదీల్లో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రో శాస్త్రవేత్తలతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన సీఎంఎస్ 02 కమ్యూనికేషన్ ఉపగ్రహంను ఎల్‌వీఎం-3ఎం-5 రాకెట్ ద్వారా ఈ సీఎంఎస్-02 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధం అయ్యారు.ఎల్‌వీఎం-3ఎం-5ను ఈనెల 24 తేదీ లో ఈ ప్రయోగం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. షార్ లో రాకెట్ అనుసంధానం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ ప్రయోగం ద్వారా 6,500 కిలోల బరువైన బ్లాక్-2 బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. సోమవారం ఈ ఉప గ్రహం షార్ కి చేరుకుంది. ఈ ప్రయోగం ద్వారా స్మార్ట్ ఫోన్ కు ప్రత్యక్ష అనుసంధానం సులభతరం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ వినియోగదారులు భూమిపై ఉండే టవర్ల మీద ఆధార పడకుండా నేరుగా కాల్స్ చేసుకోవడానికి.. బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.సీఎంఎస్-02 ఉపగ్రహం ద్వారా భారత దేశంలోని మారుమూల ప్రాంతాలకు.. కొండల్లో, కోనల్లో, దట్టమైన అడవి ప్రాంతాల్లో కూడా సరికొత్త టెక్నాలజీతో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఈ సీఎంఎస్ ఉపగ్రహం దోహదపడుతుంది. ఇప్పటికే కమ్యూనికేషన్ రంగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుండి ఎన్నో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను నింగికి పంపి ఘన విజయం సాధించారు. అయితే ఈ ప్రయోగం కమ్యూనికేషన్ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశలో ఇస్రో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. సీఎంఎస్-02 ఉపగ్రహాన్ని అక్టోబర్ 24వ తారీకు నుండి 25వ తారీఖు లోపల ఈ %ఎవీ-03-వీ%5 రాకెట్ ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఈ రాకెట్ అనుసంధాన పనులను షార్ లోని వెహికిల్ అసెంబ్లింగ్ భవనంలో ముమ్మరంగా చేశారు.ఈ రాకెట్ ప్రయోగం గనుక విజయవంతం అయితే భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తృతంగా అందించేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. అయితే ఈ ఎల్‌వీఎం-3ఎం-5 రాకెట్ ప్రయోగాన్ని అక్టోబర్24 తారీకులో ప్రయోగించే తేదీని ఇస్రో శాస్త్రవేత్తలు అధికార పూర్వకంగా ప్రకటించాల్సి ఉంది.

అపోలో యూనివర్శిటీ విద్యార్థికి రాష్ట్రపతి అవార్డు

- రాజ్‌భవన్‌లో అవార్డును స్వీకరించిన డి. రెడ్డిజీష్ణు

విశాలాంధ్ర - చిత్తూరు : ది అపోలో యూనివర్సిటీ విద్యార్థి డి. రెడ్డి జీష్ణు దేశస్థాయిలో అరుదైన గౌరవాన్ని సాధించారు. జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) 2022 - 23 సంవత్సరానికి గాను వాలంటీర్ విభాగంలో జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం స్వీకరించారు.జీష్ణు ది అపోలో యనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఏ ద్వితియ సంవత్సరం చదువుతున్నారు. ఆయన సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టారు. ఆరోగ్య అవగాహన, పర్యావరణ సంరక్షణ, రక్తదానం, గ్రామాల్లో శుభ్రత కార్యక్రమాలు, మహిళా శ్రేయస్సు వంటి రంగాల్లో విశేషంగా సేవలందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలలో మాసిక పరిశుభ్రతపై అవగాహన కల్పించి, అవసరమైన ప్యాడ్లను పంపిణీ చేశారు.అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థుల విద్యా ఫీజులు చెల్లించి సాయం చేశారు. చిత్తూరు పట్టణంలో వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు చేపట్టి, విద్యుత్ మరియు ఇంధన పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఇప్పటివరకు ఆయన 11 వేల 130 మొక్కలను నాటడంతో పాటు, పలు రక్తదాన శిబిరాలను నిర్వహించి 21 సార్లు రక్తదానం చేశారు. సామాజిక సేవలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా, జీశు కు గతంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ జాతీయ సేవా పథకం వాలంటీర్ పురస్కారం కూడా లభించింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లలో అత్యుత్తమ సేవలందించిన కొద్దిమందిని మాత్రమే ఈ జాతీయ గౌరవానికి ఎంపిక చేస్తారు. జీష్ణు రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకోవడం యూనివర్శిటీకి గర్వకారణమని, ఆయన కృషి విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని ది అపోలో యూనిర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్‌భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ హేమాద్రిరెడ్డి అభినందించారు. ఈ అవార్డు ది అపోలో యూనివర్శిటీని మరోసారి జాతీయస్థాయిలో తమ సామాజిక బాధ్యత, సేవా భావం, యువతకు ఇచ్చే ప్రేరణకు ప్రతిష్ఠాత్మకంగా నిలిపింది.

దోమ కాటుతోనే..

మలేరియా వ్యాప్తి

- హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్

విశాలాంధ్ర - రేణిగుంట: దోమకాటుతోనే మలేరియా వ్యాప్తి చెందుతుందని దోమ కాటు నుండి రక్షించడానికి జాగ్రత్తలు పాటించాలని తారకరామా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్ తెలియజేశారు. సోమవారం మా మండూరు గ్రామం నందు స్కూల్ విద్యార్థులతో వ్యాధుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు గ్రామం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం ఏర్పాట్లలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. మలేరియా అనేది ప్లాస్మోడియం అనే పరాన్నా జీవి వల్ల కలిగే వ్యాధి అని గుర్తు చేశారు. ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం ద్వారా మనుషులకు వ్యాపిస్తుందన్నారు. దీని లక్షణాలు జ్వరంతోపాటవ ఱుకు, చలి, వికారం, వాంతులు, తలనొప్పి తీవ్రమైన చెమటలు వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాల పాటి కనిపిస్తాయన్నారు.దోమల అరికట్టడానికి దోమతెరలు వాడాలన్నారు. మురికి నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల లార్వాలు పెరగకుండా చూసుకోవాలన్నారు. అలాగే మలేరియా అనేది , ఉష్ణ మండల ప్రాంతాల్లో దోమల ద్వారా సంక్రమించే ప్రాణాంతక రక్తవ్యాధి అని తెలియజేశారు. అదేవిధంగా మలేరియా లక్షణాలు సాధారణంగా దోమకాటు గురైన వ్యక్తి 7 నుండి 15 రోజులు తర్వాత వ్యాధి లక్షణాలుప్రారంభమవుతుందన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం వహించి రాదన్నారు . గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మంచినీటిలోనే ఈ దోమ ఉత్పత్తి అవుతుందన్నారు. దోమలు చిన్నవి వ్యాధులు పెద్దవన్నారు. ఈ వ్యాధి సోకిన వారు నారింజ, బొప్పాయి, పాలకూర , లీన్ మాంసం వంటి ఆహారం తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త బాబు, ఎం. ఎల్. హెచ్. పి. తేజ, ఏ.ఎన్.ఎం. నాగమణి, స్కూల్ హెచ్ఎంలు రాంప్రసాద్, యోగా నందు, ఆశా కార్యకర్త సుగుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పుత్తూరు : పేద మధ్యతరగతి వర్గాలకు కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను తగ్గించడం ఎంతో ప్రయోజన కరమని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు.. కేంద్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం వస్తు సేవల పన్ను జిఎస్టిని ప్రారంభించిన విషయం తెలిసిందే... దీని ద్వారా దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలులోకి రావడం తో పాటు పన్నులు లెక్కించడంలో అవినీతి తగ్గి పారదర్శకం పెరిగింది రెండు వారాల క్రితం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి లో పన్నులు తగ్గించి నూతన విధానాన్ని అమలు చేసిన నేపద్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ నూతన జీఎస్టీ విధానం ద్వారా భారత ప్రభుత్వం వస్తువుల ధరలు తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు విద్యా వ్యాపార వర్గాలకు ఆర్థిక ప్రయోజ నాలు కలిగి పేదరికం తగ్గుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి. తిరుమలయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధ్యాపకులకు విద్యార్థి ని విద్యార్థులకు జీఎస్టీలో ఏఏ అంశాలలో పన్ను తగ్గిందో చార్టుల ద్వారా సవివ రంగా వివరించి.. విద్యార్థులకు కలిగిన సందే హాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, కామర్స్ విభాగ అధ్యక్షులు డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ కే. శ్రీనివాసులు, ఏ. నాగేశ్వరరావు, డాక్టర్ పి. హరిబాబు తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటో చోర్ గద్దిచోడ్‌పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలోని బృందావన కాలనీలో సోమవారం ఓట్ చోర్ గద్దిచోడ్‌పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణను పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాలతో, డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు సూచనలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాగం కల్పించిన ఓటు హక్కును నేడు ప్రజలు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ప్రజల అభిమతం మేరకు ప్రభుత్వాలు ఏర్పడే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆంటోని, నవీన్, స్వామినాథన్, ఆరుణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.70వేలు విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెరందిన వీఎస్‌కే రాజు కుటుంబ సభ్యులు సోమవారం రూ.70వేలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కతజ్ఞతలుతెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై అత్యాచార యత్నం

- నిందితుడు ఆలీపై ఫోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి బీడీ కాలనీలో ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఇంటి ముందు శనివారం ఉదయం వంట పాత్రలు శుభ్రం చేస్తుండగా పాకాల ఆలీ అనే వ్యక్తి ఆ బాలికను బలవంతంగా ఎత్తుకొని ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేందుకు శరీరంపై ఉన్న బట్టలు విప్పుతుండగా మైనర్ బాలిక గట్టిగా కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల ఉన్న స్థానికులు వెళ్లి ఆ మైనర్ బాలికను అత్యాచారానికి గురికాకుండా కాపాడారు. నిందితు డు పాకాల ఆలీ స్థానికులకు దొరక్కుండా పారిపోయాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో కేసు నమోదుచేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిత తెలిపారు.

నేడు నారావారిపల్లికి ముఖ్యమంత్రి రాక

- ఏర్పాట్లను పరిశీలించిన తుడా చైర్మన్

విశాలాంధ్ర - చంద్రగిరి: ముఖ్యమంత్రి తమ్ముడు, స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు 11వ నెల విస్తర కార్యక్రమం నేడు నారావారిపల్లెలో జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు రానున్న నేపథ్యంలో కార్యక్ర మానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సోమవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి,శాసనసభ్యులు పులివర్తి నాని, నాయకులుతో కలిసి స్వయంగా పరిశీలించారు.

ప్రతి పంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి

- సర్పంచులు, పంచాయతీ సెక్రటరీల శిక్షణలో పరిపాలన అధికారి త్రివిక్రమరావు

విశాలాంధ్ర - సత్యవేడు: ప్రతి పంచాయతీ సొంత స్థానిక ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివి క్రమ రావు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన స్థానిక వనరులపై సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,డిజిటల్ అసిస్టెం ట్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి త్రివిక్రమరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు. దీంతో పాటు స్థానిక ఆర్థిక వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు,దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, గ్రామ పరిధిలో ఉన్న పంచా యతీకి సంబంధించిన ఆస్తుల లీజు వేలం వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన వివరించారు. అయితే చాలా పంచా యతీల్లో భవన నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అనుమతులు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిపై పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దృష్టి సారించి చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తదనంతరం స్థానిక వనరు లు ఎలా పెంచుకోవాలన్న అంశంపై రిసోర్స్ పర్సన్లు హరీష్,మణికంఠ,శివయ్యవివరించారు

విద్యార్థులకు సామాగ్రి అందజేత

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మండలంలోని ముచ్చివోలుకు చెందిన స్కూల్ మేళా హెల్ప్ రూరల్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సోమవారం తొట్టంబేడు మండలం తొట్టంబేడు, పిల్లమేడు. పెద్దకనపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు సామాగ్రి అందజేశారు. సభ్యులు మాట్లాడుతూ తాము ప్రతి సంవత్సరం విద్యార్థులకు బ్యాగులు, దుస్తులు, గొడుగు, జామెంట్రీ బాక్సు, వాటర్ బాటిల్ తదితర వస్తు వులను అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్ర హ్మణ్యం, ఉపాధ్యాయులు శివానందం, స్కూల్ మేళా కోఆర్డినేటర్ వెంకటేష్, ఉపాధ్యాయులు దేవీప్రసాద్, మోతీలాల్, చెంగల్రాయులు, గోపాల్, సరిత, పౌజియా, జరీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా రాతి కూసాలు నాటిన వ్యక్తులు

- పోలీసులకు సర్పంచ్ ఫిర్యాదు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని డిఎం పురం పంచాయతీ కరవాటి కండిగా గ్రామానికి చాలా సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక పొలాల గాట్లు మీద వేలేవారు. 2014 సంవత్సరంలో రైతులు గ్రామస్తులు కలిసి ప్రజ ప్రతినిధులు కలిసి జిల్లా పరిషత్ నిధులతో గ్రావెల్ పోసి రోడ్డు ఎర్పాటు చేసినట్లు డి.ఎం.పురం సర్పంచ్ ఇ.తులసి పేర్కొన్నారు. అప్పటి ఎంపీడీఓ శ్రీనివాస ప్రసాద్ సమక్షంలో రోడ్డు ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కరవాటి కండిగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డులో గుంతలను గ్రావెల్ పోసి చదును చేశారు. అనంతరం రోలర్ తో లెవల్ చేయడానికి సిద్ధం చేస్తే అదే గ్రామానికి చెందిన కె. మునిచంద్రయ్య, కే.బాలాజీ,కేముని చంద్ర, ఎం మాధవ అనే వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా నాకు రాతి కుసాలు నాటడం జరిగింది. ఇలా ఆటంకం కలిగిస్తే ఎలా అని సర్పంచ్ అడగగా నా పొలం నా ఇష్టమని రోడ్డుకు రాతి కూసాలు నాటారు. దీంతో సర్పంచ్ తులసి పోలీసులకు, రెవిన్యూ అధికారు లకు వినతిపత్రం అందించిన ఎవరు స్పందించలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తపరిచారు. ఉన్నతాధికారులు స్పందించి రాతికుసాలను తొలగించాలని సర్పంచ్ కోరారు.

దాడిచేసిన కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు నియోజవర్గం వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్ పై జరిగిన దాడికేసుకు సంబంధించి స్థానిక పోలీస్ అధికారులు ఇద్దరు నిందితులను ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో సత్యవేడు హరిజనవాడకు చెందిన నిందితులు రవి(25),తమ్ముడు పవన్(22) ఉన్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ మురళి నాయుడు సోమవారం వెల్లడించారు. వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరులో నెల క్రితం చోటు చేసుకున్న సంఘటన దృష్టిలో ఉంచుకొని సత్యవేడులో ప్రవీణ్ పై సత్యవేడు హరిజనవాడకు చెందిన రవి,ఆయన తమ్ముడు పవన్,పృధ్వి దాడికి తెగబడి తీవ్రంగా గాయపరిచారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిందితులు రవి, పవన్ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఎస్సై రామస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మురళి నాయుడు మాట్లాడుతూ సత్యవేడు పోలీసు సర్కిల్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈవ్ టీజింగ్ చేయడం,దాడులకు పూనుకోవడం,రౌడీయిజానే ప్రదర్శిస్తే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతలకు ఎటువంటి విగాతం కలిగిన అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కేసు తీవ్రతను అనుసరించి అందుకు సంబంధించిన సెక్షన్ కూడా పెడతామన్నారు. కాగా సర్కిల్ పరిధిలో పలుచోట్ల కొనసాగుతున్న వారపు సంతలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా పెడుతున్నట్టు ఆయన స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు సంబంధించి ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు.

గోసంరక్షణకు రూ.40వేలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహించే గోశాలలోని గోసంరక్షణకు గుంటూరుకు చెందిన చవ్వాకుల దినకర్ దంపతులు సోమవారం రూ.40 వేలు విరాళంగా అందజేశారు. ఈ సొమ్మును ఆలయ అధికారులు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

8 నుండి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో తపాలా శాఖ ద్వారా ఈనెల 8 నుండి 14వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గూడూరు డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ ఎల్.వి.మురళి కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 9 న జడ్పీ గర్ల్స్ హై స్కూల్, 10వ తేదీన సి.ఎస్.ఎం హై స్కూల్, 13, 14వ తేదీల్లో విఎస్ఆర్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-కార్వేటినగరం: వన్యప్రాణుల మీద డైట్ కళాశాల విద్యార్థులకు కార్వేటి నగరం లో అవగాహన కల్పించినట్లు అటవీ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను ఎవరైనా చంపాలన చూసిన వాటిని కాపాడవలసిన అవసరం మన అందరిపై ఉందన్నారు. ఎవరైనా ఎక్కడైనా అక్రమాలకు పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఆనందరెడ్డి ఎఫ్ఎస్ఓ లోకేష్, బీట్ అధికారులు వినోద్, గంగులయ్య, శ్రీనివాసులు, దొరస్వామి, డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దాము, అధ్యాపక సిబ్బంది ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-గూడూరు: ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరించేలా కృషిచేస్తామన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటి నగరంవృద్ధాశ్రమంలోనే వృద్ధులకు సోమవారం గాజుల సాయి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు గాజుల ధన శేఖర్, లత ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల సాయిని వృద్ధులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు మర్రి నాగరాజ పాల్గొన్నారు.

గ్రామసభలో అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం పంచాయితీలో ఉప సర్పంచ్ చిరంజీవి అధ్యక్షతన సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఇన్ ఛార్జ్ పంచాయతీ కార్యదర్శి మురళి హాజరయ్యారు. గ్రామసభలో గ్రామస్తులు సమస్యలు లేవనెత్తుతూ గ్రామసభ నిర్వహిస్తున్నారని కనీసం దండోరా కూడా వేయించారా సార్ అంటూ గ్రామస్థులు పంచాయితీ కార్యదర్శి మురళిని నిలదీశారు. పంచాయితీలో పాకింగ్, వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్న విన్నపాలను అధికారులు పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. గ్రామాన్ని పట్టించుకోని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫింగర్ పెట్టి జీతాలు తీసుకుంటున్నారే తప్ప అభివృద్ధి వైపు చూడడం లేదు అంటూ గ్రామస్థులు మండిపడ్డారు.గత ఎనిమిది గ్రామసభలకు సర్పంచ్‌గానీ, వార్డు సభ్యులుగానీ హాజరుకాలేదని వారు ఆరోపించారు. రెగ్యులర్ పంచాయితీ సెక్రటరీ లేక గ్రామ సమస్యలను ఎవరూ తెలియజేయడం లేదన్నారు. సచివాలయానికి వెళ్లే రహదారి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోయాయని,వాటిని తొలగించాలని కోరారు. గ్రామ పరిధిలో అక్రమ ఇసుక జల్లులు ఎన్ని ఉన్నాయో, వాటికి కరెంట్ కనెక్షన్లు ఎలా ఇస్తున్నారో ప్రశ్నించారు. సర్పంచ్ గైర్హాజరుతో గ్రామస్థుల ఆగ్రహం...

గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు సర్పంచ్ గైర్హాజరు కావడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గ్రామ సభలకు వరుసగా హాజరు కానందున పంచాయతీ సెక్రటరీని ప్రజలు నిలదీశారు. గ్రామ సమస్యలను వినేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధి లేకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

జీఎస్టీ రేట్లు తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: జీఎస్టీ రేట్లు తగ్గింపు పై గ్రామస్థాయిలో అందరికీ అవగాహన కలిగిస్తున్న కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు. మండలంలో జిఎస్టి తగ్గింపు పై గ్రామస్తులకు ప్రజలకు రైతులకు వ్యాపారస్తులకు విద్యార్థులకు అధికారులు సిబ్బంది అవగాహన కలుగజేస్తున్నారు. జీఎస్టీ పెద్దపంజాణి మండలం నోడల్ ఆఫీసర్ ఎస్వీ ప్రసాద్, ఏఈఓ సివి మురళి, పంచాయతీ కార్యదర్శులు బాలాజీ ,హరిత, రామానుజులు, వాణి ,రిజ్వానా, రెడ్డి కుమార్ పద్మనాభరెడ్డి, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం శంకరాయల పేట, శివాడి, అప్పినపల్లి, చామనేరు, అమ్మరాజు పల్లి, రాజు పల్లి, పెద్ద వెలగటూరు కోగిలేరు సచివాలయాలలో అధికారులు పర్యటించారు. సచివాలయ ఉద్యోగస్తులకు పంచాయతీ కార్యదర్శులకు సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కరపత్రాలను అందజేశారు. వ్యాపారసులు తప్పనిసరిగా తగ్గించిన జిఎస్టి వివరాలు దుకాణదారులకు కొనుగోలుదారులకు వినియోగదారులకు కనిపించే విధంగా బోర్డులు పోస్టర్లు ఏర్పాటు చేయాలని అందరికీ అవగాహన కలుగజేయాలని అధికారులు సూచించారు.

బంగారు తిరుచ్చిపై సుందరరాజస్వామి విహారం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజస్వామివారు సోమవారం బంగారు తిరుచ్చి పై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి బంగారు తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి బంగారు తిరుచ్చి పై కొలువుదీరి ఆస్థాన మండపంలో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. వర్షం కారణంగా ఊరేగింపు రద్దు చేసిన ఆలయ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ సుబ్బరాయుడు, ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

నవంబర్ 3 నుండి అన్నాగౌరీ మెడికల్ కళాశాల ప్రారంభం

సీఈఓ ప్రభాకర్రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం వేపగుంట క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన అన్నగౌరీ మెడికల్ కళాశాల తరగతులు నవంబర్ 3వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కళాశాల సీఈఓ ఇ.ప్రభాకర్రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సీఈవో ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీన అడ్మిషన్ల సందర్భంగా కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు మెడికల్ కిట్, హాస్టల్ వసతిపై అభ్యంతరాలు తెలపగా దీనిపై వెంటనే యాజమాన్యం స్పందించిందన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ఆడ్మిషన్లలో వెసులుబాటు కల్పించినట్లు స్పష్టం చేశారు. మెడికల్ కిట్ ధర నుంచి రూ.35 వేలు తగ్గించడంతో పాటు హాస్టల్ తప్పనిసరి కాదని వెల్లడించినట్లు వివరించారు. దీంతో మొత్తం 50 సీట్లు కన్వీనర్ కోటాలో 3 సీట్లు వికలాంగుల కోసం కేటాయించగా, మిగిలిన 47 మందిలో 44 మంది అడ్మిషన్స్ తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఎన్ఎంసీ నామ్స్ ప్రకారం కళాశాలలో ఉండాల్సి ఫ్యాకల్టీ కన్నా ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. అలాగే మౌళిక వసతులు, క్లీనికల్ ల్యాబ్స్, ఇతర పరికరాలు వంటి సౌకర్యాలతో మంచి వాతావరణంలో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్లే తల్లిదండ్రులు తమ పిల్లలను సంతోషంగా తమ కళాశాలలో చేర్పించడం జరిగిందని స్పష్టం చేశారు. సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ . సుధాకర్రెడ్డి, డాక్టర్ మిథున్ కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలం

విశాలాంధ్ర-గుడిపాల: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతోందని నియోజకవర్గ మహిళా అధికార ప్రతినిధి తుమ్మల లలిత తెలిపారు. సోమవారం గుడిపాల గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణరెడ్డి చెరువు నిండిపోవడంతో ఆనందోత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తుమ్మల లలిత, స్థానిక టిడిపి నాయకులు కలిసి జల హారతి సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ “కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల మన్ననలు పొందుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే చెందుతుంది. పాలనకు తోడుగా వర్షాలు సమృద్ధిగా కురవడం, చెరువులు నిండిపోవడం రైతులకు శుభసూచకం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, గోపి, యోగానందం తదితర స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొలగనున్న రేషన్ ఇబ్బందులు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని మరకాల కుప్పం రెవెన్యూ పరిధిలోని చామంచిపురం గ్రామస్తులు ప్రతి నెలా రేషన్ సరుకులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామానికి చెందిన సుమారు 80 రేషన్ కార్డుదారులు ప్రస్తుతం పక్క గ్రామమైన రేణుకాపురం రేషన్ షాప్‌కు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోంది. అయితే, మధ్యలో ఉన్న మార్గంలో నీరు నిల్వ ఉండటంతో, మరోవైపు తమిళనాడు సరిహద్దు కావడంతో ప్రతిసారి గ్రామస్తులు రవాణా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గ్రామ ప్రజలు సోమవారం గుడిపాల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం సమర్పించారు. చామంచిపురం గ్రామంలోనే రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ శ్రీనివాసులు ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి, కలెక్టర్ గారితో చర్చించి రేపటి నెల నుంచే గ్రామంలోనే రేషన్ సరుకులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు తహసిల్దార్ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, త్వరలోనే తమ ఇబ్బందులు తొలగనున్నాయంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ జిల్లా చింతామణి టౌన్ నందు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి గోపాలగౌడ్ జన్మదిన వేడుకలకు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం రోజున జన్మదిన వేడుకలకు హాజరు కావడం జరిగింది ఆయనతోపాటు పుంగునూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఎం వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి రిటైర్డ్ జడ్జ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు పెద్దల ఆశీస్సులు నాకు లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

సీఐని కలిసిన బిఎస్పీ నాయకులు

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్‌ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. పట్టణ, మరియు గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్టీ ప్రజలకు సంబంధించిన కేసులు ప్రజల జీవన విధానము భూ తగాదాలు పరిష్కారాలు నేరాలు-ఘోరాలు దొంగతనాలు నిర్మూలించుట తదితర విషయాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా నాయకులు శివాడి గోవిందయ్య కత్తి శ్రీనివాసులు ఎం కోటేశ్వరయ్య డాక్టర్ వాసుదేవన్ శంకరప్ప రాజకుమార్ మరియు బహుజన్ సమాజ్ పార్టీ 2024 లో ఎమ్మెల్యేగా పోటీచేసిన అభ్యర్థి ఎన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి

పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండల అధికారులతో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం సాయంత్రం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని పూతలపట్టు శాసనసభ్యులు వారి కార్యాలయంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ అధ్యక్షతన చేత ఐరాల మండల యం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.ఈ.పథకం క్రింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఐరాల మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐరాల మండలంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కింద ఇప్పటి వరకూ పూర్తైన పనుల వివరాలు, అలాగే కొనసాగిస్తున్న పనుల వివరాలు పురోగతి నివేదికను సమర్పించారు. కొత్త పనుల అంచనా వివరాలను తెలియజేశారు. అనంతరం అధికారులు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ప్రత్యక్షంగా ప్రజలకు ప్రయోజనం చేకూరే పనులకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి చేయడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్ బాబు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నతపాఠశాలకు క్రీడాసామగ్రి వితరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం పరిధిలోని చిల్లకూరు మండలం, పారిచెర్లవారిపాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభలో మెరుగులు దిద్దుకొని తమలోని క్రీడా ప్రతిభను ప్రదర్శించుకొనేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ఎస్ఐ ఎ.రమేష్ బాబు తమ స్వంత నిధులతో తమ ప్రతినిధి ద్వారా సోమవారం అందచేయడం జరిగింది. మెగా పేరెంట్స్ టీచర్స్ (మెగా పిటిఎం) సమావేశం లో పాల్గొన్న సమయంలో ఎస్ఐ రమేష్ బాబు, క్రీడాసామగ్రి విద్యార్థులకు అందచేస్తామని ప్రకటించారు. ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ విద్యార్థులకు 25 వేల రూపాయల విలువ కలిగిన బ్యాట్లు, బంతులు వివిద రకాల ఆటవస్తువులను అందచేయడం హర్షణీయం అని అన్నారు. మాట ఇవ్వడం దానిని అమలు చేసే వ్యక్తులు ప్రస్తుత సమాజంలో అరుదుగా ఉంటారని, ఒక పోలీసు అధికారిగా, తక్కువ సమయంలో మండలంలోని శాంతి భద్రతల విషయంలో తన ప్రత్యేక ముద్ర వేయడంతో పాటు విద్యార్థులకు సహృదయంతో క్రీడాసామగ్రి అందచేసి, మంచి మనసున్న మహనీయుడుగా విద్యార్థినీ విద్యార్థులకు చిరస్మరణీయుడుగా నిలిచిపొయారని ఈసందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, శ్రీనివాసులు, ప్రజేంద్ర రెడ్డి, సుగుణ, లావణ్య, రవీంద్ర, సంధ్యా రాణి, లీల, మధుసూధనరావు, నాగభూషణమ్మ, విధ్యుల్లత, పిఇటి కామేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: గత వారం రోజులు క్రితం చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవలం పేట గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అధికారులు వారిని పట్టుకోవడం లేదని సంబంధిత అధికారులు నిర్లక్ష్య వహిస్తున్నారని పెద్దపంజాణి మండలం మాల మహానాడు కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వారిని కఠినంగా శిక్షించలేదని పెద్దపంజాణి మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు ఆ దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్రమంతా ప్రజాసంఘాలతో కలుపుకొని రాష్ట్ర రోకలు చేస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య మండల ప్రచార కార్యదర్శి శివయ్య ప్రచార కార్యదర్శిరామచంద్ర మాల మహానాడు కమిటీ సభ్యులు గంగులప్పా బాబు యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్ గార్గేయి రంగప్ప ఎస్టి నాయకురాలు మంగమ్మ నరసింహులు నాగరాజా రంగప్ప వెంకటరమణ ఇంకా కొంతమంది ప్రజాసంఘాల నాయకులు కలిసి ఈ నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది.

పౌర్ణమి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తిలో అన్నదానం కార్యక్రమాలు జరిగాయి. శ్రీకాళహస్తీశ్వ రాలయం దుకాణాల సముదాయం వద్ద శివ ఆడియోస్ అధినేత భూపతి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఓంకార స్వామి మఠంలో కూడా అన్నదానం జరిగింది. ఆర్యవైశ్య సంఘం నాయకుడు అయిత మురళీకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపూజీ వీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి సత్రం వద్ద కూడా అన్నదానం జరిగింది.

నేడు వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రేపు మంగళవారం అక్టోబర్ 7వ తేదీన పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఎంపీడీవో బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి అందరు ప్రజాప్రతినిధులు , నాయకులు ప్రజలు మండల స్థాయి అధికారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు

వాయులింగేశ్వరుని సేవలో దేవాంగ సంఘ నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసునాంబ సమేత వాయులింగేశ్వరుని గుంటూరు జిల్లా దేవాంగ సంఘం నాయకులు స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పురోహితులచే ఆశీర్వాదం అందుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం శిఖర దర్శనం చేసుకున్నారు. దక్షిణ భారత దేవాంగ సంఘం సమాఖ్య ఉపాధ్యక్షులు మన్నెముద్దు శ్రీనివాసులు దర్శనం ఏర్పాట్లు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. దేవాంగ సంక్షేమ సంఘం గుంటూరు అధ్యక్షులు వేమన దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ,పాలక మరియు కార్యవర్గ సభ్యులు స్వామి అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.అనంతరం సూళ్లూరుపేట చెంగాలమ్మ పరమేశ్వరి దేవిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పదాధికారుల సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: గుంటూరులో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యాలయం నందు పదాదికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బి.జె.ఎం.ఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇన్చార్జ్ మద్దిశెట్టి.శ్యామేలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి.మధుసూధన్ తెలంగాణా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం లో బి.జె.ఎం.ఎస్ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాల నియామకాలు చేయటం జరిగింది. ఏలూరు జిల్లా అధ్యక్షులు గా రంగు మాధవాచారి ఎన్.టి.ఆర్ జిల్లి అధ్యక్షులు గా సాయి మణికంఠ బాలాజీ ని నియమించి వారికి దిశా నిర్దేశం చేయటం జరిగింది.

మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూథి వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆ్యధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం దుర్గ సముద్రం కు చెందిన మైనర్ బాలిక సాత్విక, వయసు 15 సంవత్సరాలు, ఈ నెల 4వ తేదీ తమ ఇంటి నుండి వెల్లిపోయిందని ఆమె తండ్రి వెంకటరత్నం చౌడేపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆమె ఆచూకీ కోసం వెతుకుతున్నాము. ఆమె ఆచూకీ తెలిసినవారు చౌడేపల్లి పోలీసులకు సమాచారం అందించగలరు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-వెంకటగిరి: సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఇంటర్మీడియట్ బోర్డు వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు విధానం పై అవగాహన కల్పించి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా పాల్గొన్న విద్యార్థుల కు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు కూడలిలో ట్రాఫిక్ అంతరాయం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ కూడలిలో ట్రాఫిక్ వలన ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోడ్డుకు ఇరు ప్రక్కల చిరు వ్యాపారులు ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ కారణం చేత ఆ పరిసర ప్రాంతం ఇరుకై వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నది. ఒక్కోసారి అటు కేరళ నుండి ఇటు తమిళనాడు నుండి వెళుతున్న భారీ వాహనాలు సైతం ఈ దారి గుండా వెళుతుండడంతో వాహనాలు నడపడం కష్టతరంగా మారుతున్నదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరుకైన విషయం తెలిసినదే, సాయంకాల సమయాలలో ట్రాఫిక్ ఎక్కువ ఉండడం చేత వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండాసంబంధిత పోలీసు శాఖ వారు సాయంకాల సమయాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చునని,ఈ ప్రదేశంలో వారపుసంత సమయాలలో ట్రాఫిక్ ఎక్కువగా వెళ్లే సాయంకాల సమయాలలో ఈ ప్రదేశం పై సంబంధిత అధికారులు దృష్టిని సారించి,ఎక్కువ సమయం ట్రాఫిక్ జామ్ అవడంవల్ల వాహనదారులు ఇబ్బందులు పడకుండా కంట్రోల్ చేయడానికి కనీసం ఇద్దరు పోలీసు వారిని ఇక్కడ వేయాల్సిందిగా వాహనదారులు తెలియజేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎఐయుఎఫ్ యువజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ సోమవారం నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ఏఐవైఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో యువసేన సంఘం నాయకులు ముత్తు నేతాజీ రాజకోటి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. యువజన సంఘం పోరాటానికి ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేస్తున్నప్పటికీ నిరుద్యోగ యువతకు సంబంధించి వారికి ఇచ్చిన హామీని అమలు చేయాలని నిరుద్యోగులకు యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 3000 ఇస్తామని ప్రకటన చేయడం జరిగింది అధికారానికి వచ్చిన తర్వాత ఇంతవరకు నిరుద్యోగ భృతి పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేనందున ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు వారికి సంఘీభావంగా ఏఐటియుసి నాయకత్వం మద్దతు ప్రకటిస్తూ నిరుద్యోగ భృతి తో పాటు నియోజకవర్గంలో పారిశ్రామిక వాడ కోసం భూసేకరణ చేయడం జరిగింది పరిశ్రమలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఆగిలి భారత యువజన సమైక్య నియోజకవర్గ నాయకులు నేతాజీ ముత్తు రాజ్ కోటి ఉదయ్ కుమార్ రాబిన్ హుడ్ హర్షిత్ మయూర నాథ్ ఏఐటియుసి నాయకులు కోదండయ్యా వేలన్ సుబ్రమణ్యం శేఖర్ యేసయ్య షిరావుద్దీన్ అహ్మదా నాయకులు పాల్గొనారు.

విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రం, మిట్టపాలెం అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ .సి.డి.పి.వో మెహబూబి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పిల్లలకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చెంచు లక్ష్మీ, నీరజ దేవి, భాగ్యేశ్వరి, పద్మావతి పాల్గొన్నారు.

జీవనోపాధి మాయం

న్యాయం చేయలని రైతు ఆవేదన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తొట్టంబేడు మండలం, బోనుపల్లె గ్రామానికి చెందిన కట్టబోయిన గిరి యాదవ్ అనే రైతు తమకు జీవనాధారమైన పట్టా భూమిని కోల్పోతున్నానని సోమవారం తిరుపతి కలెక్టరేట్ నందు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పట్టా పొలం పక్కనే ప్రభుత్వ భూమి ఉండగా విద్యుత్ ఉన్నతాధికారులు 11 కెవి విద్యుత్ లైన్ ను తనకు జీవనాధారమైన భూమిలో లాగటానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన చెందారు. తమ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకుడు డి.రామానాయుడు రాజకీయ బలం ఉపయోగించి తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, తద్వారా విద్యుత్ ఉన్నత అధికారులను సంప్రదించి తమ పట్టా పొలాన్ని లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని రైతు ఆవేదన చెందాడు. 11 కెవి విద్యుత్ లైన్ తమకు భూమిలో లాగటం వలన మామిడి, తైలం చెట్లు పెట్టుకునే అవకాశం ఉండదని దాంతో జీవనాధారమైన భూమిని కోల్పోతానని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా పోలీసు, రెవెన్యూ, విద్యుత్ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ తనని మానసికంగా హింసిస్తున్నారని పిజిఆర్ఎస్ లో అధికారులకు వెల్లడించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తమకు జీవనాధారమైన భూమిని కాపాడాలని, తమకు న్యాయం చేయాలని గిరి యాదవ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రదానం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పురపాలక సంఘం నందు స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు కార్యక్రమం నిర్వహణ జిల్లా స్థాయి కార్యక్రమం తిరుపతి కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, పురపాలక, నగర కమీషనర్లు, అధికారులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రములో 18 విభాగాలలో, 51 పట్టణ మరియు గ్రామ ప్రాంతాలకు ఈ అవార్డులను అందించడం జరిగింది. వీటిలో ఒకటిగా పుత్తూరు మున్సిపాలిటీకి స్వచ్ఛఆంధ్ర అవార్డు వరించింది. ఈ అవార్డును కమీషనర్ శ్రీమంజునాథ్ గౌడ్, కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే పుత్తూరు పురపాలక సంఘం పరిధిలో పనిచేసే ఎం. అంకయ్యకు ఉత్తమ పనితీరు కనబరిచిన పారిశుధ్య కార్మికుడిగా అవార్డును అందించడం జరిగింది. వీరికి కూడా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందించడం జరిగింది.

వరుస ట్రాక్టర్ దొంగతనాలకు చెక్

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల పరిధిలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న ట్రాక్టర్ దొంగతనాలపై పోలీసులు సత్వర చర్యలు తీసుకుని మూడు మంది నిందితులను అరెస్ట్ చేసి, రెండు ట్రాక్టర్లు మరియు రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జూలై 21న రాత్రి పసుమంద గ్రామానికి చెందిన వినాయకం రేకుల షెడ్డులో నిల్వ చేసిన మహీంద్రా కంపెనీ ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. అలాగే గత నెల 30న కృష్ణా జమ్మాపురం గ్రామానికి చెందిన చిట్టిబాబు నాయుడు ఇంటి వద్ద ఉన్న ట్రాక్టర్ కూడా దొంగతనానికి గురైంది. ఈ రెండు ఘటనలపై గుడిపాల పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చిత్తూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు డి.ఎస్.పి సాయినాథ్, వెస్ట్ సర్కిల్ సీ.ఐ శ్రీధర్ నాయుడు పర్యవేక్షణలో గుడిపాల ఎస్సై రామమోహన్ మరియు వారి బృందం దర్యాప్తు చేపట్టారు. ఘటనాస్థలాల్లోని సీసీటీవీ కెమెరా ఫుటేజ్ పరిశీలించగా, దొంగతనం చేసిన ట్రాక్టర్లు రెండూ తమిళనాడు వైపుకు తరలించబడినట్లు గుర్తించారు. తదనంతరం పోలీసులు తమిళనాడు మేల్పాడి వైపుగా నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో చలిచీమలపల్లి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు, కమ్మతిమ్మెపల్లి వైపు నుండి మేల్పాడి వైపుకు వస్తున్న రెండు ట్రాక్టర్లు మరియు వాటి ముందు ఒక మోటార్ సైకిల్ రావడంతో, పోలీసులు వారిని ఆపడానికి ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే వారిని పట్టుకుని విచారించగా, వారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు.పోలీసులు వారి ఆధారంగా దొంగతనం చేసిన ట్రాక్టర్లు మరియు మోటార్ సైకిళ్లు (స్టార్ సిటీ, పల్సర్) ను స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన మొత్తం వాహనాల విలువ సుమారు రూ.18 లక్షలు (ట్రాక్టర్లు రూ.15 లక్షలు, మోటార్ సైకిళ్లు రూ.3 లక్షలు)గా అంచనా వేశారు.అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు:1. బద్రి అలియాస్ సాయికుమార్ (26 సంవత్సరాలు), తండ్రి రాఘవులు, కోదండరామాపురం గ్రామం, కాట్పాడి మండలం, వేలురీరు జిల్లా, తమిళనాడు.2. కార్తీక్ (19 సంవత్సరాలు), తండ్రి రాఘవులు, కోదండరామాపురం గ్రామం, కాట్పాడి మండలం, వేలురీరు జిల్లా, తమిళనాడు.3. రాజమణి (47 సంవత్సరాలు), తండ్రి కృష్ణ, పరుత్తిపాడు గ్రామం, వేలురీరు జిల్లా, తమిళనాడు.పోలీసుల విజ్ఞప్తి:గుడిపాల పోలీసులు ప్రజలకు సూచిస్తూ, ప్రతి ఇల్లు మరియు వ్యాపార కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాక్టర్, మోటార్ సైకిల్, కారు వంటి విలువైన వాహనాలకు జిపి.ఆర్.ఎస్ ట్రాకింగ్ పరికరాలు అమర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన వెంటనే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. చిత్తూరు పోలీసుల కృషి ఫలితంగా, వరుస దొంగతనాల వెనుక ఉన్న నిందితులు పట్టుబడగా, ప్రజలలో నమ్మకం పెరిగిందని అధికారులు తెలిపారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని, ఇందులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

మాది రైతు సంక్షేమ ప్రభుత్వమే: ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం డక్కిలి మండలంలోని దేవుడు వెల్లంపల్లి పంచాయతీ, కుప్పాయపాళెం గ్రామంలో నిర్వహించిన గోకులంషెడ్డు మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతుల పట్ల ప్రభుత్వం ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేశారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా పాడిరైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గోకులం షెడ్డులు నిర్మించటం జరుగుతోంది. ఇవి పశుపోషకులకు సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, పాడిరైతుల ఆదాయాన్ని పెంచడంలో దోహదపడతాయన్నారు. మట్టిరోడ్లకు గుడ్‌బై అభివృద్ధికి హాయ్ఇంకా ఆయన మాట్లాడుతూ, “మన నియోజకవర్గంలో మట్టిరోడ్లు మిగలకుండా చేయడమే మా లక్ష్యం. ప్రతి గ్రామానికీ మంచి రోడ్లను, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో సీసీ రోడ్లనిర్మాణాలుపూర్తయ్యాయి. ఇంకెన్నికెన్నో గ్రామాల్లో పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులపై ప్రజల నుంచి వస్తున్న స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రామకృష్ణ, ప్రజాప్రతినిధిగా ప్రజల అభివృద్ధే తన ధ్యేయమని తెలిపారు. గ్రామస్తుల ఆనందంకుప్పాయపాళెం గ్రామస్తులు కూడా ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేశారు. గోకులం షెడ్డు, రోడ్డు నిర్మాణంతో తమ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాధవయపాలెం పీఏసీఎస్ అధ్యక్షులు, మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మండల క్లస్టర్ ఇంచార్జీ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా కార్యవర్గ ఎన్నిక సోమవారం కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చైర్మన్ గా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, వైస్ చైర్మన్ గా డాక్టర్ గుడ్లూరు మయూర్, కోశాధికారిగా జీవీ సుబ్బారావును ఎన్నుకున్నారు. ఇక సభ్యులుగా కె. కృష్ణకుమార్, ఎన్ఎస్ రవి, ఎం.శ్రీనివాస్, డాక్టర్ టి.భారతి, సి.శివ కుమార్, బుల్లిరెడ్డి, ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఎం.గుణశేఖర్ ఎన్నుకున్నారు.

గురుతేజం జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవన్లో ఉషోదయ ఫౌండే షన్, ఎంవీ కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుతేజం జీవిత సాఫల్య పురస్కారాన్ని పలువురికి ప్రదానం చేశారు. సాహితీ రంగంలో మూడు దశాబ్దాలకు పైగా కృషి చేస్తున్న ప్రముఖ రచయిత, పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీకి ట్రాఫిక్ సీఐ నిత్యబాబు, ధనాసి ఉషారాణి, శ్రీధర్రెడ్డి, ఇతర ప్రముఖులు ఈ పురస్కారాన్ని అందజేసి, సన్మానించారు. కథ, కవిత, నవల, విమర్శ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ సాయిలో అనేక పురస్కారాలు పొందిన పలమనేరు బాలాజీ నాలుగు కథా సంపుటాలను, మూడు కవితా సంపుటాలను, నవలను వెలువరించారు. సీఎం చంద్రబాబు నుంచి రాష్ట్ర తెలుగు భాషా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలమనేరు బాలాజీకి పలువురు అభినందనలు తెలిపారు.

వంక పొంగి ఉప్పరపల్లికి రాకపోకలు బంద్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండలం గుండ్లపల్లె గ్రామ పంచాయతీ ఉప్పర పల్లె గ్రామం కి వర్షం వల్ల వంక పొంగి రాక పోకలు నిలిచిపోగా జై శ్రేష్ఠ ఫౌండేషన్ అధినేత, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు కృషి తో రోడ్ కి మట్టి మరియు కంకర కల్వర్టు పైపులు వేసి రోడ్ సౌకర్యంను కల్పించారు. ఈ సందర్భంగా ఉప్పర పల్లె గ్రామస్థులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు గ్రామస్తులు అభినందిస్తూ గ్రామస్తులు అభినందిస్తూ సమస్యను దగ్గరుండి పరిష్కరిస్తున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మునీశ్వర రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అవార్డు

విశాలాంధ్ర-గంగాదర నెల్లూరు: జీడి నెల్లూరు ప్రాజెక్టులో అగరమంగళ అంగన్వాడి కార్యకర్త పార్వతి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డును దక్కించుకోవడం జరిగిందని మండల ప్రాజెక్టు పద్మసునంద తెలిపారు. ఈ అవార్డును నాగయ్య కళాక్షేత్రం చిత్తూరు లో గౌరవ చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు మురళీమోహన్, పూతలపట్టు శాసనసభ్యులు, చిత్తూరు శాసనసభుల గురజాల జగన్మోహన్, గన్నవరం శాసనసభ్యులు వెంకట్రావు చేతుల మీదుగా రాజకీయ ప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో అవార్డు ను తీసుకోవడం జరిగినదని తెలిపారు.

నారాయణవనం ఎంఈవోగా కోదండ నాయుడు

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలానికి నూతనంగా మండల విద్యాశాఖ అధికారి నియమితులైన విద్యాశాఖ అధికారి -1 అయినా ఏ కోదండ నాయుడు సోమవార ఉదయం పిఆర్టియు తరఫున పిఆర్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి టి సదా శివన్ మరియు పిఆర్టియు నారాయణ వనం మండల అధ్యక్షులు జానకిరామన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సత్కరించారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి స్వల్ప గాయాలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు-సైదాపురం రోడ్డు మార్గం లో అదుపు తప్పి ఆటో బోల్తాపడి.. ముగ్గురికి స్వల్ప గాయాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు సైదాపురం మండల పరిధిలోని కృష్ణా రెడ్డి పల్లె నుండి గూడూరు కి వస్తుండగా సైదాపురం బ్రిడ్జి దాటిన తరువాత ఆటో టైరు పగిలి బోల్తా పడిందన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు.

గీత మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గీతా మందిరంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా సత్య నారాయణస్వామి వ్రతం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం ఆలయంలోని శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు అర్చనలు చేశారు సాయంత్రం ఆలయంలో విఘ్నేశ్వర పూజ కలిసస్థాపన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు అలాగే ముత్తైదువులు అధిక సంఖ్యలో హాజరై దీపాలు పెట్టి పూజలు చేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఉభయ జాతక పుత్తూరు పట్టణం బ్రాహ్మణ వీధికి చెందిన కె బాలాజీ శర్మ (పురోహితులు) కే సత్యవాణి దంపతులు కుమారుడు కె చిద్విలాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మంగళహారతులు ఇచ్చి పూజలు చేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

కుప్పం మార్కెట్ యార్డ్ కు ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ అవార్డు

విశాలాంధ్ర-కుప్పం: స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర అవార్డు కార్యక్రమంలో భాగంగా కుప్పం మార్కెట్ యార్డ్ కు జిల్లా ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ అవార్డు లభించిందని కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ జి ఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం సంతోషదాయకం అని ఈ అవార్డు రావడానికి కారకులు అయిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. ఈ అవార్డు ప్రధానం కార్యక్రమం లో ఏఎంసి కమిటీ డైరెక్టర్ లు ఉదయ్ , భానుమూర్తి, యం.సుబ్బు, పవన్ తో పాటు సెక్రటరీ పాల్గొని అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ అవార్డ్ అందుకోవడం జరిగింది అని మార్కెట్ కమిటీ చైర్మన్ జి ఎం రాజు తెలిపారు.

నూతన కళావేదిక డైట్ కు అంకితం

విశాలాంధ్ర-కార్వేటినగరం: వారంతా ఒకే కళాశాలలో చదువుకున్నారు చదువు పూర్తవ్వగానే ఎవరికి వారే ఉపాధ్యాయులుగా వెళ్లిపోయారు. ఎవరు ఏ పాఠశాలలో పనిచేస్తున్నారు,ఎవరు ఎక్కడ స్థిరపడ్డారో ఎవరికి తెలియదు ఎక్కడో ఒకరో ఎందరో అప్పుడప్పుడు కలుసుకొని మాట్లాడుకునేవారు ఇతర మిత్రుల గురించి మాకు చేసుకునేవారు తప్ప పెద్ద గా పరిచయాలు లేనివారుగా మారిపోయారు ఇంతలో ఒక ఫోన్ కాల్ తమ టిటిసి కళాశాల జ్ఞాపకాలను గుర్తుతెచ్చింది మనం కలిసి చదువుకున్న డైట్ కళాశాలలో అప్పటి స్నేహితులతో మళ్ళీ అపూర్వ కలయికకు శ్రీకారం చుదుతున్నాం అన్న మాటలు వారందరినీ ఒకటి చేశాయి.అనంతపురం, కర్నూలు నెల్లూరు,కడప,చిత్తూరు జిల్లాలో ఎక్కడెక్కడో ఉన్న వారందరినీ ఒకటిగా చేసింది 39 ఏళ్ల తర్వాత మళ్లీ డైట్ లో విద్యార్థులుగా మారిపోయారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఆదర్శ డైట్ గా పేరొందిన జిల్లా విద్యా శిక్షణ సంస్థలో 1985 -86 విద్యా సంవత్సరంలో టీచర్ ట్రైనింగ్ కోర్సు చదివిన విద్యార్థులు ఆదివారం డైట్ కళాశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో నూరు మంది విద్యార్థులు కలిసి ఒక సంవత్సరం పాటు టిటిసి చదువుకున్నారు. వీరిని ఇన్నేళ్ల తర్వాత ఒకటి చేయాలని ఉద్దేశంతో కార్వేటి నగరానికి చెందిన ఆ బ్యాచ్ విద్యార్థులు గాజుల నాగేశ్వరరావు, మర్రి శేఖర్, ఆనంద్, మురుగన్ ఎస్ ఎస్ నాయుడు, శ్రీనివాసులు, మనోహర్, అరుణ ల స్నేహితుల వివరాలను సేకరించి అపూర్వ కలయిక ప్రయత్నంలో విజయం సాధించారు. 39 సంవత్సరాల అనంతరం డైట్ కళాశాలలో కలుసుకోవడంతో వారి ఆనందానికి హద్దులు లేవు. వయసు మీరినా ఆటపాటలతో సందడి చేశారు. అలాగే తమకు విద్యాబోధనలు అందించి మృతి చెందిన గురువులకు తమతో చదువుకొని అకాల మరణం పొందిన మిత్రులకు శ్రద్ధాంజలి గడించారు.

యానాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-కుప్పం: యానాదులకు రక్షణ కల్పించాలి, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి, భవిష్యత్తు లో ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి అని, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కుప్పం లో యానాదులపై దాడులు శోచనీయం అని యానాదుల సంఘ నేతలు డిమాండ్ చేశారు. కుప్పం మండలం ఎం కె నూరు గ్రామస్తులయిన మని, గణపతి, కనక, అమద లపై దాడి జరిగిందని. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. కుప్పం రాజావారి పార్క్ నుండి అధికసంఖ్యలో యానాదుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు, తలపల వెంచు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో యానాదులతో కలిసి డి.ఎస్.పి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి బాధితులకు న్యాయం చేయాలని డి.ఎస్.పి పార్థసారథి కి విన్నవించుకొన్నారు. స్పందించిన డి.ఎస్.పి పార్థసారథి యానాదులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారని యానాదుల సంక్షేమ సంఘం నేతలు తెలిపారు. యానాదుల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా చైర్మన్ అత్తూరు చెంగల్రాయులు, మాజీ డివిఎంసి మెంబెర్ మోపూరు అడివయ్య, జిల్లా అధ్యక్షురాలు ఎలుగోటి రేవతి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రాములమ్మ, ఉపాధ్యక్షురాలు పనబాకుల కల్పన, స్థానిక గిరిజన నాయకులు నారాయణ, వెంకటరమణ, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

షార్‌లో ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా శ్రీహరికోట లో సోమవారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను బ్రహ్మ ప్రకాష్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రఘునాథన్ శ్రీ ఆనంద్ పాల్గొన్నారు. షారు డైరెక్టర్ ఎస్ .పద్మ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఈ వారోత్సవాలు అక్టోబర్ 4వ తేదీ నుండి 10 తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్రో డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. శంభు ప్రసాద్, పి.సునీల్,జి, రమేష్ బాబు, గోపికృష్ణ, ఈ కార్యక్రమంలో షార్ ఉద్యోగస్తులు, విద్యార్థులు,శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో సోమవారం మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, స్థానిక వైసీపీ నేతలు ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం ఆలయ అధికారులు ఈయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయుని సన్నిధిలో ఆలయ వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ఆలయ అధికారులు ఈయనను ముక్కంటి శేషవస్త్రంతో సన్మా నించి... స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్ర మంలో అంజూరు శ్రీనివాసులు, సిరాజ్ బాషా, లోకేష్ యాదవ్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, కంఠా ఉదయ్ కుమార్, ముత్తు, కంచి గురవయ్య, మొద్దుమూడి రవి, చుక్కల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలలో పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 07వ తేదిన పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

కాణిపాకం శ్రీ వరసిద్ధిని సేవలో

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం. శ్రీ స్వామివారిని దర్శించుకునకర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ అరవింద్ గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- చిత్తూరులో ఘనంగా స్వచ్ఛత అవార్డులు పంపిణీ

విశాలాంధ్ర - చిత్తూరు: స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రము నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, విశిష్ట అతిథి గన్నవరం ఎమ్మెల్యే ఎర్లగడ్డ వెంకట్రావు, మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, డి సి సి బి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, కూటమి పార్టీ నాయకులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత, శానిటేషన్ పైన ఆలోచన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి లో స్వచ్ఛత అవార్డులు 2025 ప్రకటించడం జరిగింది తెలిపారు ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ఆలోచనలతో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమం అమలు చెప్పినట్టు తెలిపారు. ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి మాసం నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నారని, స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశా లలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాల యాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సా హక అవార్డులు - 2025కు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాల పై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గాన్ని, ప్రతి మండలాన్ని, ప్రతి గ్రామాన్ని, శానిటేషన్ నందు మనమందరం కలిసి పనిచేసి జిల్లాను అగ్రస్థానం ఉండే విధంగా కష్టపడాలని తెలిపారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ముందు చూపు ఉన్న వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు, స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లాకు మరిన్ని అవార్డులు రావాలని అందుకు అందరము కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీష్ నాయుడు, కార్పొరేటర్లు, అవార్డు గ్రహీతలు, తదితరులు, పాల్గొన్నారు.

అర్జీలను..

సకాలంలో పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రజా వేదికకు 276 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందే లా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధారాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ -157, పౌర సరఫరాల శాఖ -10, సెర్ప్ -10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -06, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -17, పోలీసు శాఖ -15, విద్యుత్ శాఖ -5, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ -04, పబ్లిక్ హెల్త్ -03, హౌసింగ్ -2, టిటిడి -01, తుడ -1, ఎండోమెంట్ -02, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ -03, ఎపిఎస్ఆర్టిసి -01, బ్యాంకింగ్ -01, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1,రూరల్ వాటర్ సప్లై -02,అని మల్ హస్బండ్రి -01, కాలేజి ఎడ్యుకేషన్ -02, స్కూల్ ఎడ్యుకేషన్ -05, భూగర్భ గనుల శాఖ -1, ఫిషరీస్ -01, వాటర్ రిసోర్సెస్ -1, బిసి వెల్ఫేర్ -01, ట్రైబల్ వెల్ఫేర్ -02, సమగ్ర శిక్ష -01, వెరసి మొత్తం 276 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందిం చిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షించాలి

కామాంధులకు న్యాయవాదులు సహకరించొద్దు : సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు

విశాలాంధ్ర - చిత్తూరు: మైనర్ బాలికలపై గ్యాంగ్ రేప్,మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న దుర్మార్గపు కామాంధులైన నిందితులకు న్యాయవాదులు మానవతా దృక్పథంతో ఆలోచించి నిందితులకు సహకరించకూడదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కామాంధులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ గత ఐదు రోజులకు ముందు చిత్తూరు జిల్లా, పెనుమూరు క్రాస్, మురకంబట్టు క్రాసు సమీపంలోని అటవీ శాఖ వారు ప్రజలకు విశ్రాంతి కోసం,,సేద తీర్చుకోవడానికి వస్తున్న మైన మైనర్ బాలిక పై కన్ను వేసి ముగ్గురు కామాంధులు గ్యాంగ్ రేప్ చేయడం శోచనీయమన్నారు. చిత్తూరు న్యాయవాదులు ఆలోచించి కామాంధులైన నిందితులకు కఠినంగా శిక్షపడే విధంగా చూడామన్నారు. నిందితుల తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించకుండా బాధితుల పక్షాన నిలబడాలన్నారు. అధికార పార్టీ అయినా, ప్రతిపక్ష పార్టీ అయినా ఇలాంటి దుర్మార్గుల కామందులను రౌడీలను గుండాలను రాజకీయ పార్టీలు చేర్చుకోవడం వల్లే మైనర్ బాలికల పైన, వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులు మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు పెట్టినా నిందితులకు భయం లేకపోవడం రాజకీయ పార్టీల నాయకుల అండతో బయట తిరుగుతున్నారని తీవ్రంగా విమర్శించారు ఇలాంటి వారిని పార్టీలో కండువాలు కప్పి చేర్చుకోవడంతో వలన పార్టీలకుకూడా చెడ్డపేరు వస్తుందని సూచించారు అటవీ శాఖ వారు ఏర్పాటు చేసినటువంటి పార్కుల వద్ద గస్తీ పెంచాలని డిమాండ్ చేశారు చిత్తూరు నగరంలోని ప్రజలు గుమి కూడే పార్కుల్లో కూడా లోకల్ పోలీసులు నిఘా ఉంచాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మణి ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే.విజయ గౌరీ, నగర కార్యదర్శి బి. కుమారి,మహిళా సమైక్య గౌరవ అధ్యక్షురాలు ఏ.జమ్మిలాబీ,డి హెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి టి.సి.మహేష్, నాయకులు హెచ్.బాలాజీ రావు, పి.గజేంద్ర బాబు , యస్. దేవయాని, ఫైరోజ్, యస్..ఆముద తదితరులు పాల్గొన్నారు..